

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 181 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 28, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






## మహనీయుల జాబితాలో మందకృష్ణ

మానవ జన్మలో మరువలేని ఉద్యమకారుడు

కారణజన్ముడిగా అవతారం ఎత్తారు.. మానవ మహనీయుడు మందకృష్ణ

పేరు పక్కన కులం పేరును గర్వంగా రాసుకునే చరిత్ర నిర్మించారు

ప్రభుత్వాలతో ఒంటరిగా పోరాటం చేసిన గుండె ధైర్యం కలిగిన ఉద్యమకారుడు

చరిత్ర కలిగిన ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఉద్యమ నాయకుడు

కష్టాలను ఎదుర్కొని 30 ఏళ్ల పోరాటం చేసిన మొనగాడు

పద్మశ్రీ అవార్డుకు అన్ని విధాలా అర్హుడు

జాతి లక్ష్యాలను ఛేదించిన లక్ష్యసాధకుడు : డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దళిత జాతి ఆణిముత్యమైన మందకృష్ణకు పద్మశ్రీ లాంటి అరుదైన గౌరవం దక్కడం యావత్ జాతి గర్విస్తుందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. మంగళవారం ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగను మనస్ఫూర్తిగా అభినందించారు. ఉన్నత లక్ష్యాలను మార్గాలుగా ఎంచుకొని ఒక్కొక్క మెట్టు ఒక్కొక్కమెట్టును అధిగమిస్తూ ప్రభుత్వాలతో పోరాటాలు చేసి చివరగా తన అనుకున్న లక్ష్యమైన ఎస్సీ కుల వర్గీకరణను సాధించడంతోపాటు. బహుజనుల లక్ష్యాలను సాధించడం కోసం ఉద్యమాలను కొనసాగిస్తున్నారన్నారు. పేరుకే ఎమ్మార్పీఎస్ వ్యవస్థను స్థాపించిన ప్పటికిని దళిత బహుజన మైనారిటీ అనగారిన పేదల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తుకు చేశారు. జీవిత లక్ష్యాలను పక్కా ప్రణాళికలతో కొనసాగించిన మాన్యశ్రీ మందకృష్ణ జీవితం కోట్ల మందికి ఆదర్శమన్నారు. 30 ఏళ్ల ఉద్యమాన్ని ఓపికతో మోసి పదరాన్ని పాట్లు పాడిన మందకృష్ణను అరుదైన గౌరవాలు అలింగనాలు చేసుకుంటున్నాయన్నారు. ఉద్యమ ప్రణాళికలను ఎంచుకోవడంలో దిట్టయైన పేరుగాంచిన

- మిగతా 2లో..





## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

సీఎం రేవంత్ రెడ్డి

2

పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది

ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి

అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి

మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా

జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలీ

వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి

వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి

ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

## భూభారతి పేద రైతులకు చుట్టం



ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

2

జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి


మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

## 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

2





## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాల పరిష్కారం

ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

వివరాలు 6లో

## సినిమా హాళ్లలో రేట్లు దారికి రావాల్సిందే

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను స్వాగతించిన దిల్‌రాజు

వివరాలు 2లో

సమస్యలపై సమరంగా జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# మహనీయుల జాబితాలో మందకృష్ణ

మొదటి పేజీ తరువాయి

మందకృష్ణ ఆది నుండి తన లక్ష్యం నెరవేరేవరకు ఉద్యమాన్ని అంటిపెట్టుకొని జీవించారన్నారు. ప్రజా ఉద్యమాలకు బీజాలు వేసిన మహా ఉద్యమ నేతను చూసి నేడు భారతదేశం గర్వపడుతుందన్నారు. ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు ఆప్యాయంగా పిలుచుకొని అలింగణం చేసుకునే ఉద్యమ స్థాయిని కొనసాగించిన మందకృష్ణ పేరు ఇప్పుడు ఎప్పుడు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. కష్టాలను చూసి పిరికితనంతో పార్టీలు మారుతున్న రాజకీయ నాయకులను వేల సంఖ్యలో గమనిస్తున్న నేటి దినాల్లో సుమారు 30 సంవత్సరాలు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా పార్టీల సహకారం లేకుండా తన గుండె ధైర్యం తన పోరాటం తన నిజాయితీ తన ఉద్యమానికి ఆనవాళ్ళుగా పెట్టుకొని తన అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం 30 సంవత్సరాలు పోరాటాలు చేశారన్నారు. ఆయా ప్రభుత్వాలు తనకు సహకరించినప్పుడు పొంగిపోలేదు.ఆయా ప్రభుత్వాలు తనను వ్యతిరేకించినప్పుడు నిరుత్సాహపడలేదు. కేవలం తను సాధించాల్సిన లక్ష్యం కోసం ప్రభుత్వాలను మెప్పిస్తూనే తన పోరాటాలు కొనసాగించే క్రమంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం కాస్త బహుజన ఉద్యమంగా మారి అణగారిన వర్గాల కోసం అహర్నిశలు పోరాటాలు చేసిన ఉద్యమ నేతగా సఫలీకృతులైనరన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మందకృష్ణ పోరాటం వల్లనే ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా ఏర్పాటు చేశామని చెప్పడంలో మందకృష్ణ నిజాయితీగల ఉద్యమం దాగి ఉందని గర్వంగా చెప్పగలమన్నారు. ఎన్నో రాజకీయ పదవులు ఎంతో ఆర్థిక లాభసాయకమైన సంపదలు తనను ప్రభావితం చేయాలని చూసినప్పటికిని ఎక్కడ తలదించుకోకుండా ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా తన లక్ష్య మార్గానికి కట్టుబడి ఉన్నాడని పేర్కొన్నారు. నిజాయితీగా ఉద్యమాలను కొనసాగిస్తున్న సందర్భంలో అనేక అక్రమ కేసులతో పాటు నెలల తరబడి జైలు జీవితాలను సైతం అనుభవించిన చరిత్రకారునిగా మహనీయుల జాబితాలో చేరిపోయారన్నారు. ఒంటరివాడు ఏం చేస్తాడులే అనుకునే సమయంలో ఏకంగా దేశ ప్రధాని స్వయంగా ఎస్సీ కుల వర్గీకరణకు ఒప్పుకునే విధంగా మెప్పించగలిగారన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో అవినాభావ సంబంధాలు,రాజకీయ విభేదాలు, ఉద్యమ సహకారాలు, ఉద్యమ విభేదాలు కలిగి ఉన్నటువంటి మందకృష్ణ మాదిగ తన పోరాటమే తన ఊపిరిగా జీవించిన తీరు నవయువ ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచిపోగలదన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో లక్ష్యసాధన కోసం దీర్ఘకాలిక ఉద్యమాన్ని కొనసాగించిన ఉద్యమ నేతగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. సామాన్యులను ప్రభావితం చేయడంలో ఎలాంటి గొప్పతనం ఉండదు గానీ ఏకంగా ముఖ్యమంత్రులను, దేశ ప్రధానిని కేంద్ర మంత్రులను ప్రభావితం చేయగలిగిన ఉద్యమ నాయకత్వాన్ని కొనసాగించిన మందకృష్ణుడు మహనీయుడు అవుతున్నందున బహుజనులు ఎంతో ఆనంద పడుతున్నారన్నారు. శత్రువులను సైతం తన ఉద్యమాలతో మెప్పించిన గొప్ప వ్యక్తిగా మంచి మనసున్న వ్యక్తిగతమైన తన భావాలను కడవరకు కొనసాగించారన్నారు. త్వరలో తన నిజాయితీ గలిగిన ఉద్యమానికి గుర్తింపుగా మరో అత్యున్నత పదవిని సాధించబోతున్నట్లు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. డప్పులు కొట్టిన చేతులు రాజ్యాంగ విలువలను రక్షించే బాధ్యతను చేపట్టాయన్నారు. చెప్పులు నేర్చిన చేతులు జాతి విలువను దేశస్థాయికి చేర్చాయన్నారు. 30 ఏళ్ల చరిత్ర కలిగిన ఉద్యమంలో ఎన్నోసార్లు ముక్కలైన తన గుండె భావాలను తనకు తానే పునర్నిర్మించుకున్నారన్నారు. ప్రభుత్వాలను "ఢీ"కొట్టడంలో మందకృష్ణ గుండె ధైర్యవంతమైనది, గొప్పదన్నారు. కరుడుగట్టిన కష్టాలను ఎదుర్కొని 30 ఏళ్లుగా పోరాటాలు చేసిన మొనగాడుగా రికార్డులోనీకి ఎక్కారన్నారు. పగోడు కూడా ఏం గుండె రా బాబు ఈయదని తలపించే విధంగా ఉద్యమ ప్రణాళికలను నిర్మించుకునే వారన్నారు. జైలు జీవితపు రోజులు నేర్పిన అనుభవాన్ని రంగరించుకొని చరిత్రను తిరగరాసారన్నారు. మారుతున్న కాలంలో మార్పు చెందని ఉద్యమకారునిగా నిలిచిపోవడం కోసం తీవ్రమైన సాహసాలను కొనసాగించారన్నారు. పోరాటం ఫలించడం పట్ల విజయం దరి చేరడం పట్ల జాతి బిడ్డల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్న మాన్యశ్రీ మందకృష్ణ మునుపెన్నడు లేని విధంగా మహోన్నతను ప్రదర్శిస్తుండడం మరువలేనిదిగా, మరపురానిదిగా, గుర్తుండిపోగలదని గర్వంగా చెప్పారు.



# భూభారతి పేద రైతులకు చుట్టం

ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి
ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరున్స్



**హైదరాబాద్,మే27(జై భీమ్ న్యూస్):**

భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయెద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ

29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం

**హైదరాబాద్,మే27(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది.) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ- అధికారులు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ- సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ- అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ- భేటీలో వివరించాలని అధికారుల కమిటీ-కి డిప్యూటీ- సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?

**హైదరాబాద్,మే27(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ-టె-ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ-సులు అందజేసింది.

# ఘనంగా పద్మ పురస్కారాలు

అవార్డులు అందుకున్న శోభన, మందకృష్ణ

**న్యూఢిల్లీ,మే27(జై భీమ్ న్యూస్) :**

ఢిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్మాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేయగా.. తాజాగా మరికొందరికి అవార్డులను అందజేశారు.

# గల్లంతయిన వారిలో ఏడు మృతదేహాలు లభ్యం

**కోనసీమ,మే27(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని ముమ్మిడివరం మండలం కనిమిలంక పంచాయతీ పరిధిలోని సలాదివారిపాలెంలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. శు భకార్యానికి వచ్చిన 11 మంది యువకులు చెరువులో స్నానం చేయడానికి వెళ్లిగా.. అందులో ఎనిమిది మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం పోలీస్, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారిలో ఏడు మృతదేహాలు(÷ూ।÷ఎ। ఉ।శ ఇ÷ఎ।) లభ్యమయ్యాయి. రాజేశ్, మహేశ్, క్రాంతి, పాల్‌ల మృతదేహాలు చూసి కుటు-ంబసభ్యులు తీవ్రంగా రోధిస్తున్నారు. మిగితా వారి కోసం గాలింపు కొనసాగుతుంది. గల్లంతైన వారి వివరాలు.. కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌లుగా గుర్తించారు.

# వైసిపి హయాంలో పారిశ్రామిక వేత్తలకు అవమానం

మహానాడు వేదికగా మంత్రి టిజి భరత్ విమర్శలు

**కడప,మే27(జై భీమ్ న్యూస్): ?**

గత వైసీపీ హయాంలో పారిశ్రామిక వేత్తలను ఘోరంగా అవమానించారని ఏపీ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో టెక్‌స్టైల్స్ పాలసీ ఇచ్చి గైడ్ లైన్స్ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గైడ్‌లైన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చామని అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసునని చెప్పారు. ఏపీలో పెట్టు-బడులు పెట్టవద్దని ఫారెన్ కంపెనీలు ఏపీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాయని.. ఆ విధంగా గత వైసీపీ ప్రభుత్వ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్యం÷-ర వచ్చిందని కొందరు పారిశ్రామిక వేత్తలు తనతో చెప్పారని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు వస్తే మనం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి స్వాగతిస్తున్నామని మంత్రి టీ-జీ భరత్ వెల్లడించారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుని వైసీపీ హయాంలో 10 మందికే పరిమితం చేశారని... 2014-19 టీ-డీపీ హయాంలో 60 మందితో పనిచేశామని గుర్తుచేశారు. నేడు దాదాపు 50 మంది పనిచేస్తున్నారని తెలిపారు. మన ప్రభుత్వ విధానాలు ప్రమోట్ చేయడంలో ఈ బోర్డు పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా ఒక బోర్డు జపాన్‌లో పర్యటిస్తోందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంపెనీలకు అన్ని పాలసీలు, గైడ్‌లైన్స్ తీసుకొచ్చామని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు ఎప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెన్స్ గురించి చెబుతారని తెలిపారు మంత్రి టీ-జీ భరత్.

# అధికారిక కార్యక్రమంగా ఎన్టీఆర్ జయంతి

ఉత్తర్వులు జారీచేసిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,మే27(జై భీమ్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకులను జరపాలని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది.. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభు త్వం... అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రతి సంవత్సరం మే 28వ తేదీన ఈ వేడుకలు నిర్వహించాలని చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు.. సచివాల యంలోని అన్ని విభాగాలు, అన్ని విభాగాధిపతులు, రాష్ట్రంలోని అన్ని కలెక్టర్లు, జిల్లా మేజిస్ట్రేట్లు్ర- అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొంది ప్రభు త్వం.. ఓవైపు కడప వేదికగా టీ-డీపీ మహానాడు జరుగుతోంది.. ఈ పసుపు పండగ వేదికగా ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు.. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరగనున్నాయి.. ఇక, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించే విషయం విదితమే..

# 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,మే27(జై భీమ్ న్యూస్):**

రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు- తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు- ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు. ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్ల సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

## మహానాడు పేరు అంటేనే తెలుగుదేశం

**అమరావతి,మే27(జై భీమ్ న్యూస్):**

తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మహానాడు... ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగుదేశం' పార్టీనే అని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడి పోయిందని ప్రతి ఏటా జరిగే మహానాడు వేడుక అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాయలసీమ గడ్డపై... కడపలో అంగరంగ వైభవంగా జరిగే మహానాడు చారిత్రక రాజకీయ పండుగ అని వెల్లడించారు. ఈ శుభవేళ తన పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లకి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులకు శుభాభినందనలు తెలిపారు. ప్రజాసేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయని కొనియాడారు.

# 99 రూపాయలకు ఎకరా ఇచ్చినట్లు రుజువు చేస్తావా





### చేస్తే వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోతా
### జగన్ విమర్శలపై నారా లోకేశ్ సవాల్

**కడప,మే27(జై భీమ్ న్యూస్):**

యూఆర్ఎస్ఏ కంపెనీకి ఎకరానికి 99 రూపాయలకు ఇచ్చామని నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానంటూ మంత్రి లోకేశ్ ఛాలెంజ్ చేశారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చామని.. టాప్ 100 ఐటీ కంపెనీల్లో ఎవరు వచ్చినా ఇలానే ఇస్తామని అన్నారు. జగన్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉందని వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో పరిశ్రమలను తరిమేశారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో దర్యాప్తు పారదర్శకంగా సాగుతోందని మంత్రి అన్నారు. సీఎం పదవి పోయాక కూడా జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. రాబోయే ఐదు దశాబ్దాలు పార్టీ భవిష్యత్ బాగుండాలని.. అందుకనే సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు. లోకేష్ పార్టీలో ఒక భాగమే అని... ఆయనే పార్టీ కాదని అన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చేస్తానని.. పార్టీ కార్యకర్తలు ఏ పదవి అడిగినా ఇస్తామని అన్నారు. సీనియర్లు, జూనియర్లు కలిసి పని చేయాలని.. అప్పుడే పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తల్లో కసి ఉందని... బాగా ఆక్టివ్‌గా ఉన్నారన్నారు. అధికారంలో ఉన్నామని.. అధికారంలోకి వచ్చాక అహం ఉండకూడదని అన్నారు. ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తామని.. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ గ్రూప్ ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి భేటీ అవుతారన్నారు. ఇందులో కార్యకర్తల సాధక బాధలు తెలుసుకుంటారని చెప్పారు. పార్టీలో ఎప్పుడు చర్చ అనేది ఉండాలని.. అప్పుడే పార్టీ వైబ్రెంట్‌గా ఉంటుందని అన్నారు. గడిచిన 11 నెలల్లో అన్ని ప్రాంతాలకు ప్రాజెక్ట్‌లు వచ్చాయన్నారు. రాయలసీమలో రెన్యువల్ పవర్‌ను తీసుకొచ్చామని తెలిపారు. సజ్జన్ జిందాల్ కడపలో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టేందుకు ముందుకు వచ్చారని.. మరో 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ వైఖరి దొంగే.. దొంగ దొంగ అన్నట్టు-గా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ.. ఒక్కటి కూడా బయటకు పోదని స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైకాపా ప్రభుత్వం లేదన్నారు. పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని, పదవులు రాలేదని నేతలు అలకబూనడం మానేయాలని హితవు పలికారు. తాను విద్యాశాఖ మంత్రి అయ్యాక ఏపీలో ఏ ఒక్క పాఠశాల కూడా మూసివేయలేదన్నారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వైకాపా నేతలు కళ్లు తెరిచి చూడాలన్నారు.పార్టీ కార్యకర్తలు అందరికి ఒకేసారి న్యాయం చేయలేమని.. కానీ పార్టీ కోసం పని చేసిన చాలా మందికి పదవులు ఇచ్చామన్నారు. వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలు 9,800 పాఠశాలలు ఏర్పాటు- చేశామన్నారు. ఒక్క పాఠశాల కూడా మూయలేదన్నారు. ప్రధానితో రెండు గంటల సేపు కూర్చోవడం తన అదృష్టమని చెప్పుకొచ్చారు. 'నేను ప్రధానికి 20 ప్రశ్నలు వేశాను. ఆయన నాకు తండ్రిలా సమాధానం చెప్పారని అన్నారు. ప్రభుత్వానికి ఎంత సమయం కేటాయిస్తామో పార్టీకి కూడా అంత సమయం కేటాయిస్తామని వెల్లడించారు. ఈ సారి ప్రభుత్వం, పార్టీని రెండు బ్యాలెన్స్ చేస్తామని తెలిపారు. కుప్పంలో ఎనిమిది సార్లు చంద్రబాబు గెలిచారు కాబట్టి ఆయన మార్క్ డెవలప్‌మెంట్ కనిపిస్తుందన్నారు. ఇదిలావుంటే మహానాడు వేదికగా టీ-డీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కి కీలక బాధ్యతలు అప్పగిస్తారనే చర్చ సాగుతోంది.. మరోవైపు, లోకేష్‌ను డిప్యూటీ సీఎంను చేయాలనే అభిప్రాయం కూడా గతంలో గట్టిగానే వినిపించింది.. అయితే, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిపై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తదుపరి సీఎం మీరేగా అన్న మీడియా ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ.. ముఖ్యమంత్రి పదవికి అంత తొందరేముందని ప్రశ్నించారు.. సీఎం చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ నాయకులు.. ఆయన ఇంకా యువ నాయకుడే అని అభివర్ణించారు.. దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం చాలా అవసరం.. ప్రజలకు సేవ చేసేందుకు పదవితో సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాం కాబట్టి అంతా బాగుందనే భావన సరికాదు.. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్తేనే వాస్తవాలు తెలుస్తున్నాయన్నారు లోకేష్.. వీరయ్య చౌదరికి నివాళులర్పించేందుకు వెళ్తే పొగాకు రైతుల సమస్యలు తెలిశాయి. వెంటనే అధికారులను, మంత్రుల బృందాన్ని అప్రమత్తం చేశాం.. పార్టీకి నిరంతరం ఫీడ్‌బ్యాక్ అవసరం అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు.. కింది స్థాయి అభిప్రాయాలపై నిరంతరం చర్చ జరగాలి.. పార్టీ బలంగా ఉండాలి.. సంస్థాగతంగా బాగుండాలని మీడియా చిట్‌చాట్‌లో పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం చేయాలి. అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీ ఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు.. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే యువగళం లక్షయంగా పేర్కొన్నారు.

## భారత నాణ్యతా ప్రమాణాలు భేష్

### ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్‌లో నాదెండ్ల

**న్యూఢిల్లీ,మే27(జై భీమ్ న్యూస్):**

నాణ్యతా ప్రమాణాల విషయంలో భారత్ అగ్రభాగానుందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. భారత ప్రమాణాలు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని నాదెండ్ల మనోహర్ అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. త్వరలో బులియన్ హాల్ మార్కింగ్ ప్రారంభిస్తామని, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ కోసం విధాన ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి తెలిపారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. భారత దేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పాత్ర స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.2014-15లో భారత్‌లో కేవలం 2,000 స్టాండర్డ్స్ మాత్రమే ఉన్నాయని.. 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందన్నారు. ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత్ తయారు చేసిన స్టాండర్డ్స్ 95 శాతం హార్మొనైజ్డ్‌గా గుర్తింపు పొందాయని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం చేశారని వివరించారు. హాల్ మార్కింగ్ విషయంలో గణనీయమమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్ మార్కింగ్ అమలులో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా విస్తరణలో భాగంగా ప్రతి జిల్లాలో హాల్ మార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## సినిమా హాళ్లలో రేట్లు దారికి రావాల్సిందే

### పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను స్వాగతించిన దిల్‌రాజు

**హైదరాబాద్,మే27(జై భీమ్ న్యూస్):**


సగటు సినిమా ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురావడం అనే అంశం పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని దిల్ రాజు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలను అందరికీ అందుబాటులోకి తేవాలన్న పవన్ అభిప్రాయం అభినందనీయం. దీనిని మనమందరం స్వాగతించి, కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని అన్నారు. అలాగే, థియేటర్ల నుంచి ఓటీ-టీ- ఎ÷-లాట్ ఫామ్ కి సినిమాలు త్వరగా వెళు తుండటంతో ప్రేక్షకులు ఓటీటీ వైపు మొగ్గు చూపుతున్నారు. కాబట్టి, ఒక సినిమా ఎంత కాలానికి ఓటీటీకి వెళ్ళాలి అనే అంశంపై మనమందరం కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం మనందరికీ ఉందని ఆయన సినీ వర్గాల వారిని అన్నారు. ప్రేక్షకుడికి వెండితెరపై సినిమా చూసే అనుభూతిని అర్థవంతంగా తెలియజేయడం మనందరి బాధ్యత, ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా కాకుండా ఫిలిం ఛాంబర్ ద్వారా మాత్రమే సంప్రదించాలనే సూచన పరిశ్రమకు శాశ్వత దిశ ఇస్తుంది. అందుకే తెలుగు చిత్ర పరిశ్రమ ప్రభుత్వాలతో కలసి ముందుకు సాగాలి. ఈ దిశగా ముఖ్యమైన తొలి అడుగులు వేసిన గౌరవనీయులు పవన్ కళ్యాణ్ కి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవడానికి మరో ముఖ్యమైన కారణం పైరసీ. మనమంతా కలిసికట్టుగా పైరసీపై పోరాడినప్పుడే, మన ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించగలగుతాము. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన అన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపి, మన తెలుగు సినిమా అభివృద్ధికి నిర్మాతల మండలి కలిసికట్టు-గా తోడ్పడుతాం అంటూ దిల్ రాజు పేర్కొన్నారు.

## మహానాడులో టిడిపికి విరాళాల వెల్లువ

### 17కోట్లు విరాళంగా వచ్చినట్లు ప్రకటన

**కడప,మే27(జై భీమ్ న్యూస్) :**

మహానాడు వేదికగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టీడీపీకి విరాళాల వర్షం కురిసింది.. కేవలం రెండు గంటల వ్యవధిలోనే 17 కోట్లకు పైగా విరాళాలు వచ్చినట్టు టీడీపీ ప్రకటించింది.. పార్టీ తరపున సేకరించిన విరాళాలు పార్టీ కోసమే కాకుండా, పేదలు, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు .. టీడీపీకి విరాళాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పిలుపునివ్వగా.. రెండు గంటల వ్యవధిలేనే భారీగా విరాళాలు ఇచ్చారు టీ-డీపీ నేతలు, కార్యకర్తలు.. పార్టీలో డబ్బున్న నేతలు కార్యకర్తల సంక్షేమానికి విరాళాలు ఇవ్వాలి కోరారు సీఎం చంద్రబాబు.. అయితే, పార్టీ బ్యాంకు ఖాతాను ప్రకటించిన వెంటనే 17 కోట్ల రూపాయల విరాళాలు వచ్చాయని ప్రకటించారు.. పార్టీకి విరాళాలు ఇచ్చిన దాతలు అందరికీ అభినందనలు.. ఆన్‌లైన్‌లో కూడా పార్టీకి విరాళాలు అందించవచ్చు.. అన్నారు చంద్రబాబు.. మహానాడు ఎప్పుడు నిర్వహించినా హుండీ ఏర్పాటు- చేసి.. సేకరించిన విరాళాలు పేదల కోసం ఖర్చు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది.. మహానాడు తొలిరోజు ప్రకటన చేయగానే స్పందించి రూ.17 కోట్లకు పైగా విరాళాలు అందించిన టీడీపీ నేతలు, అభిమానులు అందరికీ అభినందనలు తెలియజేశారు కడప వేదికగా పసుపు పండుగ మహానాడు అట్టహాసంగా సాగుతోంది.. మంగళవారం ప్రారంభమైన మహానాడు.. మరో రెండు రోజుల పాటు- కొనసాగనున్న విషయం విదితమే..



# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండాలి






**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ రాజ్ కుమార్, టెక్నీకల్ ఎఒ కమలాకర్, సంబంధిత శాఖ అధికారులు, షాపు యజమానులు సందీప్ బండి తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ యాక్సెసరీ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ పోలీసులు, కమిషనర్ టాస్క్ ఫోర్స్ (సెంట్రల్ జోన్)తో కలిసి, జగదీష్ మార్కెట్, అబిడ్స్‌లోని బహుళ మొబైల్ యాక్సెసరీ దుకాణాలపై దాడి చేసి, నకిలీ ఆపిల్ ఉత్పత్తులను అమ్ముతున్నందుకు నలుగురు దుకాణ యజమానులను అరెస్టు చేశారు. నిందితులు ఆపిల్ లోగోలు, ప్యాకేజింగ్‌ను చట్టవిరుద్ధంగా ఉపయోగించి ఇయర్‌పాడ్‌లు, పవర్ బ్యాంకులు, యు.ఎస్.బి కేబుల్‌లు, బ్యాక్ కవర్లు వంటి నకిలీ ఉపకరణాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఆపరేషన్ సమయంలో ?1.01 కోట్ల విలువైన నకిలీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ వస్తువులను ముంబై నుండి మార్కెటింగ్ ఏజెంట్ల ద్వారా తీసుకువచ్చినట్లు తేలింది. తదుపరి చర్య కోసం నిందితులను అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. టాస్క్ ఫోర్స్‌కు అందిన విశ్వసనీయ నిఘా ఆధారంగా ఈ దాడి జరిగింది.

# క్రీడాలు మానసికొల్లాసానికి దోహదపడతాయి

**ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,తనయుడు స్వర్గీయ నాయిని విశాల్ పేరిట ప్రతి ఏటా నిర్వహించే క్రికెట్ పోటీలలో భాగంగా మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నాయిని యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ కు సీఐ పి.సత్యనారాయణ రెడ్డిహాజరై టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులు గర్వించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటగాళ్లతో పాటు నిర్వాహకులు, నాయిని యువసేన టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారి అంటూ యువకులను నమ్మించి మోసం చేస్తున్న కిలాడి లేడీ అరెస్ట్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

డాక్టర్ ప్రత్యూష ఐఏఎస్‌గా చలామణీ అవుతూ యువకులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న కిలాడి లేడీ సరితను అరెస్టు చేసిన పోలీసులు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన సరిత అలియాస్ ప్రత్యూష విద్యార్థిని ముసుగులో హాస్టల్లో ఉంటూ తోటి యువతుల సెల్ ఫోన్లు, నగదు దొంగలించేది. కొంతకాలంగా డబ్బున్న వారిని టార్గెట్ చేస్తూ తాను డాక్టర్, ఐఏఎస్, డీఎస్పీ కూతురు అంటూ రకరకాల పదవులను వాడుకొని యువకులను మోసం చేస్తున్న సరిత, ఏడాది క్రితం ఒక వైద్యుడిని బెదిరించి రూ.5 లక్షలు వసూలు చేసిన సరిత, మరో యువకుడిని డబ్బు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి మరీ డబ్బులు వసూలు చేసిన సరిత, మూడు రోజుల క్రితం డైల్ 100 ద్వారా పోలీసులకు ఫోన్ చేసి తాను డీఎస్పీ సతీమణిని అంటూ ఒకసారి, యువతి హత్య జరిగిందని మరోసారి పోలీసులను ఆటపట్టించిన సరిత. సరిత పైన చైతన్యపురి, ఉప్పల్, నల్గొండ టూ టౌన్, మిర్యాలగూడ వన్ టౌన్, నార్కెట్పల్లి, నల్గొండ పోలీస్ స్టేషన్లలో చోరీ కేసులు నమోదు చేసిన పోలీసులు.నిన్న ఒక చోరీ కేసులో సరితను అరెస్టు చేయగా, వాస్తవాలు బయటపడడంతో రిమాండ్‌కు తరలించిన పోలీసులు.



# జిడబ్ల్యూఎంసి 30, 31వ డివిజన్ అభివృద్ధిపై కార్పొరేటర్లకు వినతి

**హన్మకొండ సిపిఎమ్ బృందం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 30, 31 డివిజన్ కార్పొరేటర్ లను కలిసి డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం బృందం మురికి వాడలలో నివసిస్తున్న ప్రతి పేదవాడికి స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గ నిర్దేశాన్ని చూయించాలి సిపిఎం డిమాండ్. గత కొంతకాలంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో వెలువడిన సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రం అర్థ చేశారు అనంతరం మంద సంపత్ సిపిఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రజలు రోజువారి జీవన విధానంలో చాలీ చాలని అర్ధాకలితో కూలీలుగా ఇండ్లలో పాచి పని వంట పని, డ్రైవర్ గా ప్రైవేట్ సంస్థలలో చాలీచాలని నెలసరి ఆదా యంతో జీవించలేని పరిస్థితులు అనేకం నిరంతరం అనుభవిస్తూనే ఉన్నారు కానీ ఇలాంటి పరిస్థితుల్లో నివసిస్తున్న మురికివాడల్లో ఉన్న పేద ప్రజలుకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన దారిద్ర్యరేఖకు దీగు వుగా ఉన్న వారికి తెల్ల రేషన్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు కలిగి స్థానికతను గుర్తింపు పొంది పన్నులు చెల్లిస్తూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్ గెలవడం కోసం ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యేని గెలిపించడం కోసం ఎంపీ ఎన్నికల్లో ఎంపీని గెలిపించడం కోసం గెలిచిన తర్వాత మా సమస్యలు పరిష్కారం అవుతాయి అని కొత్త కొత్త ప్రభుత్వాలని అధికారంలోకి తీసుకువస్తే ఏళ్ల తరబడి కాలం గడుస్తున్న ఇప్పటికీ కనీసం సురక్షితమైన బుక్కెడు నీళ్లు కనీసం వాడుకున్న వేస్ట్ నీరుని పక్కన డ్రైనేజీలో పంపలేని పరిస్థితులు చీకటైతే వెలుతురు లేని పరిస్థితులు ఎక్కడికి అక్కడ వాడుకున్న చెత్తని తీసుకోపోలేని పరిస్థితులు ఇలాంటి పరిస్థితుల వల్ల సీజనల్ వ్యాధులతో అనేక రకాల అనారోగ్య సమస్యలతో సతమవుతున్న పాలకవర్గాలు అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వారు డిమాండ్ చేశారు సొంతింటి కల పేరుతో 31వ డివిజన్ న్యూ శాయంపేటలో, 30, డివిజన్ జితేందర్ అంబేద్కర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అయినప్పటికీ ఇప్పటికీ 10 సంవత్సరాల కాలం గడుస్తున్న ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ సొంత ఇల్లు చూడకుండానే చనిపోయిన అభాగ్యులం ఎంతో మంది ఉన్నారు అయినా కూడా ప్రతి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం లేదు అని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల వాగ్దానాలను కనీస అవసరాలను తీర్చే పరిస్థితి కనబడటం లేదని ప్రభుత్వ ఆరు గ్యారెంటీలలో ఏ గ్యారెంటీ లేకుండా పోతుందని అలాగే నిరంతరం ఎంతటి ఉన్నవారికైనా లేనివారికైనా కనీస అవసరమైన స్థానిక సమస్యలను పరిష్కారం చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన కోరారు ఇప్పటికైనా ప్రతి ఒక్క అర్హులైన కుటుంబాలకు సమస్య పరిష్కారం చేయడంతో పాటుగా ఆంటీ ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకి వారి కుటుంబ విసులుబాటుకి రాజు యువ కిరణాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా సంక్షేమ పథకాల అమలు చేయాలని ఆరోగ్య సమస్యలు వస్తే భరోసాగా నిలిచే వైద్య సదుపాయాలని అందించాలని ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవాడికి అందే విధంగా చర్యలు చేపట్టాలని బాలసముద్రంలోని డంపింగ్ యార్డ్ వల్ల పక్కనే ఉన్న ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని వెంటనే అక్కడి నుండి డంపింగ్ యార్డ్ ని తీసివేయాలని ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ అధికార యంత్రాంగం మురికివాడల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండే విధంగా చర్యలు చేపట్టే విధంగా కౌన్సిలింగ్ సమావేశాలలో ప్రజల పక్షాన కార్పొరేటర్ల గళం విప్పాలని మురికివాడలపై ప్రత్యేకమైన చర్చ జరగాలీ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ప్రభుత్వ పాలకవర్గాల వైఫల్యాలని ప్రజల ముందుకు తీసుకుపోయి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో30, 31వ డివిజన్ నాయకులు మండల నాయకులు ఆలకుంట యాకయ్య, దూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణలో సర్వే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి)జై భీమ్ న్యూస్**

లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్డ్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని అన్నారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు, హసన్ పర్తి, ఆత్మకూరు, ధర్మసాగర్, హన్మకొండ కాజీపేట మండల సర్వేయర్లు సుజాత, ఎర్రప్రేగడ, సిబ్బంది పాల్గొన్నారు.




# ఎసిబి పేరుతో బెదిరింపులు

**కఠిన చర్యలు తీసుకుంటామన్న డైరెక్టర్**

**హైదరాబాద్,మే27(జై భీమ్ న్యూస్):**

అవినీతి నిరోధకశాఖ అధికారులమని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ మోసగాళ్లు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిసిందని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి మోసాలు తమ దృష్టికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఏసీబీ అధికారులు ఎవరూ కేసుల విషయంలో కానీ, ఇతర కారణాలతోనూ డబ్బులు డిమాండ్ చేయరని పేర్కొన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓ నకిలీ ఏసీబీ అధికారిపై కేసు నమోదైందని వెల్లడించారు. ఏసీబీ అధికారులుగా చెప్పుకొంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అప్రమత్తమై ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064కు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# లోకల్ సైన్సు కాంగ్రెస్ ప్రతినిదులతో తెలంగాణా సైన్సు కాంగ్రెస్ ప్రతినిదుల సమావేశం





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అందరం కలిసి యూనివర్సిటీని ముందుకు తీసుకోని వెళ్ళదం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో 27వ మంగళ వారం రోజున మద్యాహ్నం నిర్వహించిన ప్రెస్ మీట్ లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అకాడమిక్ వాతావరణం సెమినార్ లు, వర్క్ షాప్ లు, ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు, పూర్వ విద్యార్థులు సమ్మేళనంలు, విద్యార్థులకు అవగాహనా సదస్సులు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణ ద్వార అకాడమిక్ వాతావరణన్ని విద్యార్థులు, అధ్యాపకుల సహకారంతో బలోపేతం చేసామని అన్నారు, ఆల్మనాక్ ప్రకారం కొద్ది మార్పులతో తెలంగాణా లోనే అన్ని యూనివర్సిటీల కంటే ముందుగా డిగ్రీ, పి.జి. పరిక్షల నిర్వహించిటం జరిగింది అన్నారు, ప్రాంగణ నియామకాలు చేపట్టాం అన్నారు, యూనివర్సిటీ బడ్జెట్ ను గౌరవ ముఖ్యమంత్రి సహకారంతో రూపాయలు 98.00 కోట్ల నుంచి రూపాయలు 144.00 కోట్లకు పెంచటం జరిగింది. అదికాక 50.00 కోట్లు అబివృద్ధి గ్రాంట్ నుకూడా బడ్జెట్ లో పొందటం జరిగింది అన్నారు, దీనిని పూర్తిగా మౌలిక వసతులకు, అకాడమిక్ నిర్వహణకు ఖర్చు చేస్తాం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ రుసా 2.0 నిధులు ఎంపిక అయింది అని, దీని ద్వార విశ్వవిద్యాలయంలో కే-హబ్ ను నిర్వహణలోనికి తీసుకోని వస్తాం అన్నారు. సెంటర్ ఫర్ ఎంటర్ ప్రేన్యుర్షిప్, ఇన్నోవేషన్ సెల్ గా చేస్తాం అన్నారు, 5 రీసెర్చ్ సెంటర్ లను, వ్యక్తిగత ప్రాజెక్ట్ లను, 65 మంది ప్రాజెక్ట్ ఫెల్లోషిప్ లకు అవకాశం వచ్చింది అన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీలో స్కిల్ల్స్ ఆధారిత కోర్స్ లను ఎ.ఐ.సి.టి.ఇ నిబంధనల మేరకు ప్రారంభిస్తాం అన్నారు, జీవ నైపుణ్యాలు, బాషా నైపుణ్యాలు పెంచే దీశాగా సెల్ లను ఏర్పాటు చేస్తాం అన్నారు, ఆగష్టు 19వ తేది నుంచి విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ సంవత్సరంలోనికి అడుగిడుతున్న సందర్భంగా మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ నిర్వహిస్తున్నాం అన్నారు. దీనికి గుర్తుగా స్వర్ణోత్సవ అకాడమిక్ బిల్డింగ్ ను, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ శతాబ్ది లోనికి అడిగిడుతున్న సందర్భంగా సెంటినరీ బిల్డింగ్, అకాడమిక్ బ్లాక్ ల స్థాపన కు ముఖ్య మంత్రికి ప్రతిపాదనలు అందించినట్టు తెలిపారు, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ అకాడమిక్ బ్లాక్, హాస్టల్, కామన్ మెస్, ట్రైబల్ విద్యార్థులు కొరకు ఒకటి బాలుర, ఒకటి బాలికల వసతి గృహల కోసం ఏర్పట్లు చేస్తున్నాం అన్నారు, సంబందిత అధికారుల నుంచి వచ్చిన నివేదికల స్వీకరణ అనంతరం, పాలక మండలి నిర్ణయం మేరకు ప్రహరి గోడ నిర్మాణం చేపడుతాం అన్నారు, విద్యార్థులలో నైపుణ్యాల అబివృద్ధి కోసం న్యాస్కం (నేషనల్ అసోసియేషన్ అఫ్ సాఫ్ట్వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ - నాస్కమ్), ఐటిఈఎస్ తో అవగహన ఒప్పందం కుదుర్చుకున్నాం అన్నారు, పి.వి విజ్ఞాన పీఠం ను ప్రారంభించి సామాజక, ఆర్థిక పురోగతి పరిశోధనలు కేంద్రంగా అబివృద్ధి చేస్తాం అన్నారు, విద్యార్థుల సౌకర్యార్థం ఒక మేల్ మెడికల్ ఆఫీసర్, ఒక ఫిమేల్ మెడికల్ ఆఫీసర్ ను, విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రంలో నియామకం చేసినట్టు తెలిపారు, జూలై 7వ తేది 2025 లోన 23వ స్నాతకోత్సవ నిర్వహణకు తెలంగాణా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతి ఇచ్చినట్టు, 573 గోల్డ్ మెడల్ లు, 546 పిహెచ్ డి పట్టాలు ప్రధానం చేయనున్నారు అని, హైదరాబాద్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు ముఖ్య అతిదిగా విచేస్తారని తెలిపారు. విలేఖరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

# తెలంగాణా సైన్సు కాంగ్రెస్ సమావేశ బ్రోచర్ విడుదల

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం 49 సంవత్సరాలు పూర్తీ చేసుకొని 50వ వసంతం లోనికి ప్రవేశిస్తున్న స్వర్ణోత్సవ వేడుకను పురస్కరించుకొని, తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ వారి సహకారంతో తెలంగాణా సైన్సు కాంగ్రెస్ 2025, ను ఆగష్టు 19 %-% 21 ల మధ్య మూడు రోజుల పాటు నిర్వహించ నున్న సందర్భంగా దానికి సంబందించిన బ్రోచర్ ను విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో, మీడియా సమక్షం లో విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, తెలంగాణ అకాడమి అఫ్ సైన్సెస్ అద్యక్షులు ఆచార్య సిహెచ్. మోహన్ రావు, సెక్రటరీ ఆచార్య సత్యనారాయణతో కలిసి విడుదల చేసారు, ఈ సైన్సు కాంగ్రెస్ కు విశ్వవిద్యాలయం నుంచి ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న ఆచార్య బి. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రోజల సమావేశం లో రెండు ప్లీనరీ సెషన్ లు, నాలుగు దీమటిక్ సమాంతర సెషన్ లు, రెండు సబ్ ధీమ సెషన్, నాలుగు స్పెషల్ థీం సమాంతర సెషన్ లు, నాలుగు సమాంతర ఓరల్ ప్రజెంటేషన్ లు, రెండు సమాంతర పోస్టర్ సెషన్ లు, ప్యానల్ చర్చలు ఉంటాయి అని తెలిపారు, తెలంగాణా ఏర్పడిన తరువాత ఈ సైన్సు కాంగ్రెస్ రెండవది అని మొదటిది 2018వ సంవత్సరంలో వరంగల్ నిట్ లో జరిగింది అని, సుమారు 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారు అని ఆచార్య వెంకటరం రెడ్డి వెల్లడించారు, ఈ కార్యక్రమం లో తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ సెక్రటరీ ఆచార్య సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆచార్య సంజీవా రెడ్డి, జాయింట్ సెక్రెటరి ఆచార్య వి. రవీందర్, ట్రేజరార్ ఆచార్య ఎస్.ఎం. రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులతో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, లోకల్ ఆర్గనైజింగ్ కమిటీ అద్యక్షులు ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఎన్. ప్రసాద, ఆచార్య టి. మనోహర్, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య హనుమంత్, ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య పి.వరలక్ష్మి, వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లు, డీన్, విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు, అంతకుముందు సైన్సు కాంగ్రెస్ లోకల్ ప్రతినిధులు తో కమిటీ హాల్ ముచ్చటించారు.



# ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదమ్మ గడ్డను ఆకస్మికంగా తనిఖీ చేసిన హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య. ఈ సందర్భంగా హాజరు పట్టిక, సేవల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని , ఆసుపత్రికి వచ్చిన వారితో మర్యాదగా వ్యవహరించాలని, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అనుగుణంగా చికిత్స అందించాలన్నారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని సందర్శించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ దోమల పుట్టకుండా ,కుట్టకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని వారములో రెండు రోజులైన మంగళవారం, శుక్రవారం, రోజున డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని డ్రై డే ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలన్నారు. రాబోయే వర్షకాలంలో వచ్చేటువంటి వర్షాకాల వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన చేయాలని, నగరపాలక సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలన్నారు. గత సంవత్సరం పెద్దమ్మ గడ్డ ఆరోగ్య కేంద్ర పరిధిలో 14 డెంగీ పాజిటివ్ కేసులు నమోదయాయని కాబట్టి సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎపిడమిక్ మరియు కీటక జనిత వ్యాధులకు సంబంధించిన నోడల్ పర్సన్లు మరింత శ్రద్ధగా అందరిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. మలేరియా డెంగ్యూ, రాపిడ్ టెస్ట్ కిట్లు, అవసరమైనటువంటి మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

**నర్సింగ్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం..**

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని ఆరు 24/7 పీహెచ్సీలలో మెరుగైన మాత శిశు సంక్షేమ సేవలు అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని, అవసరమైన చోట నర్సింగ్ ఆఫీసర్స్ ను ఎంఎన్ఓ లను డిప్యూటేషన్ పై పంపించడం జరిగిందని వారు మెరుగైన సేవలందించేలా వైద్యాధికారులు సిబ్బందితో కలిసి కృషి చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చేటువంటి వారి యొక్క వివరాలను, వారికి అందించిన చికిత్స వివరాలను, పంపిణీ చేసిన మందుల వివరాలను, ఫాలో అప్ సేవలను , వ్యాక్సిన్ లభ్యత, భద్రత తదితర అంశాలను ఫార్మసీ ఆఫీసర్ తో కలిసి నిర్వహించాలన్నారుయ,ఎన్సిడి రీ స్క్రీనింగ్, గర్భిణీ స్త్రీలకు అవసరమైన పరీక్షలు నిర్వహించడం అలాగే వారిని సాధారణ ప్రసవాలకు ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు. ఆరోగ్య మహిళ, మేటర్నిటీ మార్బిటీ క్లినిక్ లక్ష్యాలను పూర్తి చేయాలని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా ఎన్ సి డి స్టేట్ కోఆర్డినేటర్ సత్యేంద్రనాథ్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇక్తాదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి జిల్లాలోని నర్సింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలను విజయవంతం చేద్దాము

**వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో హైదరాబాద్ కి తరలివేలుదాము**

**తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ అడుగులో అడుగేసి ముందుకు కదులుదాం**

**తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదానికి పురుడుపోసిన ఓరుగల్లు జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం**



**వరంగల్ జిల్లా జై బీమ్ న్యూస్**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్ -143) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఆర్ లెనిన్ గారి ఆదేశాలనుసారం వరంగల్ జిల్లా ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మిట్ట నవనీత్ కార్యదర్శి నిలం శివ ఆధ్వర్యంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శోభన్ చే రజితోత్సవ సంబరాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బండి రవి, వెలిషాల పూర్ణ చందర్ ఉపాధ్యక్షులు అమీర్ కార్యవర్గ సభ్యులు హరినాథ్, బందేల, కృష్ణ ,రాజేష్, భాస్కర్, పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్సీ కవిత



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భా వించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుం దన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో- ఆర్డినేటర్లను నియమిం చినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమ మే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైం దన్నారు. సింగరేణి ప్రాంతం లో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరిం చి సింగరేణిని రక్షించుకు న్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# కారుణ్య నియామకం కోసం గత 19 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఓ మహిళ కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

కారుణ్య నియామకం కోసం గత 19 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఓ మహిళ కలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నెరవేర్చారు. హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు ఇచ్చి ఆ కుటుంబంలో సంతోషం నింపారు. వరంగల్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బి.భీమ్ సింగ్ సర్వీస్‌లో ఉండగా 24 సెప్టెంబర్ 1996లో ఎన్‌కౌంటర్‌లో మరణించారు. తండ్రి మరణం నేపథ్యంలో కారుణ్య నియామకం కోసం ఆయన కూతురు బి. రాజశ్రీ దరఖాస్తు చేసుకున్నారు. అయితే వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తూ గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించాయి. రాజశ్రీ అనేక సార్లు ప్రభుత్వానికి విజప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. రాజశ్రీ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన రేవంత్ రెడ్డి నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని సీఎంఓ అధికారులకు సూచించారు. దాంతో హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజశ్రీ తన కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే నాగరాజుతో వచ్చి ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి**

**అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి**

**మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ఆరోపణలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ...మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని,రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ.. రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ వైవి గణేష్, మేన శ్రీను, డిఎం సివిల్ మహేందర్, డిసిఎస్ఓ కొమురయ్య , హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్ కె. నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాల పరిష్కారం**

**ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**





హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్ మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన 2350 మంది సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామని వివరించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి హెల్త్ టెస్ట్ లు చేశామని, ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని అన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగానూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని వివరించారు. యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధానకర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఇచ్చిన విలువైన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, సొలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్వోడీలు, తదితరులు పాల్గొన్నారు.

## తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు

**ఐ.ఆర్.సి.టి.సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి.ఎస్.జి.పి కిషోర్**




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ.ఆర్.సి.టి.సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి.ఎస్.జి.పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

**ప్యాకేజీ 1... (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర–ఎస్.జెడ్.బి.జి 44)..**

ఈ యాత్రలో (కాశీ)వారణాసి, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగరాజ్, శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, బరంపూర్, భువనేశ్వర్ మీదుగా.వెళ్తుంది. .

**ప్యాకేజీ 2 (ఐదు జ్యోతిర్లింగ యాత్ర – ఎస్.సి.జెడ్.బి.జి 43)...**

ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %–% ఓంకారేశ్వర్) %–% త్రయంబకేశ్వర్ – భీమశంకర్ %–% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.

**సౌకర్యాలు....**

రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు %ుషుషు.అతీష్ఠి–ౕశీబతీఱంఎ.ఛశీఎ% వెబ్సైట్ ని సంప్రధించాలని డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి – టూరిజం తెలిపారు.

## అంబాల గ్రామంలో ఇంట్లోకి దూరిన భారీ కొండా చిలువ

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని కేశవపూర్ రోడ్డులో రాం లక్ష్మన్ కాలనిలో రాత్రి సుమారు 9.30ని. లకి రోడ్డుపై ఇంచుమించు రెండు మీటర్ల పొడవు కలిగిన కొండా చిలువ ఇంట్లోకి వచ్చి దర్శనమించే సరికి కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురై ఇళ్లలోనుండి బయటకు రాలేదు. ఇదిలా ఉంటే స్థానిక పెద్దలు వర్షం పడుతుండడంతో విష పురుగుల సంచారం ఉంటుందని, కానీ ఇంత భారీ కొండ చిలువ ఇళ్లలో సంచారించడం ప్రజలు భయందోళనాకు గరయ్యారని అన్నారు. వర్ష కాలంలో గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలువురు పెద్దలు అన్నారు.



# మరోసారి వైభవ్ దుమ్ములేపుడు..!



ఐపీఎల్ 2025లో రాజస్తాన్ రాయల్స్ తరపున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ.. అతి తక్కువ బంతుల్లోనే సెంచరీ చేసి దుమ్ములేపాడు. ఇక ఆ తర్వాత అండర్ 19 జట్టులో చోటు సంపాదించుకుని అందరిని ఆశ్చర్యపరిచాడు. ఖ్రూా 2025లో లీగ్ స్టేజిలోనే రాజస్థాన్ రాయల్స్ ఇంటికి చేరింది. అయితే 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ పరుగుల సునామీ మాత్రం క్రికెట్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో అతడు ఇంగ్లాండ్‌లో వన్డేలు ఆడేందుకు భారత అండర్ 19 జట్టుకు ఎంపికయ్యాడు. జూన్ 24 నుంచి అండర్ 19 జట్టు ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమవుతుంది. ఇందులో 5 యూత్ వన్డేలు, 2 మల్టీ-డే క్రికెట్ మ్యాచ్‌లు ఆడనుంది. ఖ్రూా 2025లో వైభవ్ సూర్యవంశీ ఒక మ్యాచ్ ఆడినందుకు రూ. 7.5 లక్షలు శాలరీ తీసుకున్నాడు. ఇక ఇప్పుడు అండర్-19 మ్యాచ్‌లకు బీసీసీఐ నుంచి ఎంత పొందుతాడంటే..! వైభవ్ సూర్యవంశీ ఇండియా-ఏ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకుంటే.. ప్రతి మ్యాచ్ ఆడినందుకు అతడికి రూ. 20 వేలు లభిస్తుంది. రిజర్వ్ ఆటగాళ్లలో ఉంటే ప్రతి మ్యాచ్‌కు రూ. 10 వేలు పొందుతాడు. భారత అండర్-19 జట్టు పర్యటన జూన్ 24 నుంచి ప్రారంభమై జూలై 23 వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల వార్మప్ మ్యాచ్ ఆడటమే కాకుండా, భారత అండర్-19 జట్టు 5 యూత్ వన్డేలు, 2 మల్టీ-డే మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడునుంది. టూర్ షెడ్యూల్ విషయానికొస్తే.. జూన్ 24న 50 ఓవర్ల వార్మప్ మ్యాచ్ ఉంటుంది. జూన్ 27 నుంచి జూలై 7 మధ్య 5 వన్డేలు జరుగుతాయి. మొదటి మల్టీ-డే మ్యాచ్ జూలై 12 నుంచి 15 వరకు.. రెండో 2 మల్టీ-డే మ్యాచ్ జూలై 20 నుంచి 23 వరకు ఉంటుంది.

# క్రికెట్‌లో అనూహ్య ఘటన..



సాధారణంగా క్రికెట్‌లో విచిత్రాలు జరుగుతుంటాయి. కొన్నిసార్లు ఎవరూ ఊహించని విధంగా కొన్ని జట్లు భారీ స్కోర్ సాధిస్తే.. మరోవైపు కొన్ని జట్లు అత్యల్ప స్కోర్‌కి పరిమితమవుతుంటా యి. అయితే ఇలాంటి మ్యాచ్‌ని మాత్రం మీరు గతంలో ఎక్కడ చూసి ఉండరు. 427 పరుగుల లక్ష్య చేధనలో ఓ జట్టు కేవలం 2 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ మిడిలెసెక్స్ కౌంటీ లీగ్‌లో ఈ వింత చోటు చేసుకుంది. ఈ లీగ్‌లో మూడో టైర్ డివిజన్‌లో సోమవారం నార్త్ లండన్ సిసి 3తీస శ×కి, రిచ్‌మండ్ సిసి ╕ష్ర శ× మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ సీసీ నిర్ణీత 45 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 426 పరుగుల భారీ స్కోర్ సాధించింది. నార్త్ లండన్ బ్యాటింగ్‌లో డాన్ సిమ్మన్స్ (140) శతకం సాధించాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి దిగిన రిచ్‌మండ్ సిసి ఆరంభం నుంచే వికెట్లు కోల్పోతూ వచ్చింది. పరుగులు చేయకుండానే బ్యాటర్లు ఒకరి తర్వాత మరొకరు పెవిలియన్ బాటపట్టారు. దీంతో రిచ్‌మండ్ 5.4 ఓవర్లలో 2 పరుగులకే ఆలౌటైంది. నార్త్ లండన్ బౌలింగ్‌లో మాథ్యూ రాన్సన్ 5 వికెట్ల పడగొట్టగా.. థామస్ పాటన్ 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించారు. రిచ్‌మండ్ బ్యాటర్లలో 9 మంది డకౌట్ అయ్యారు. చివరి బ్యాటర్ విక్రమ్ మంగళూరు బ్యాటింగ్‌కి రాలేదు. దీంతో రిచ్‌మండ్ 2 పరుగులకే ఆలౌట్ అయింది. అందులో ఒకటి వైడ్ కావడం గమనార్హం. దీంతో నార్త్ లండన్ 424 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా, ఈ మ్యాచ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్, లిస్ట్-ఎ క్రికెట్ కిందకు రానుందన ఈ చెత్త రికార్డును పరిగణలోకి తీసుకోలేదు.

# గుజరాత్‌ను కలవరపెడుతున్న బౌలింగ్..

ఐపిఎల్ సీజన్ 2025లో గుజరాత్ టైటాన్స్ అసాధారణ ఆటతో ప్లేఆఫ్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం గుజరాత్ 18 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. కానీ చివరి రెండు మ్యాచుల్లో ఓటములు చవిచూడడం జట్టుకు కలవర పరిచే అంశంగా చెప్పాలి. వరుసగా మూడు మ్యాచుల్లో గుజరాత్ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లతో జరిగిన పోటీల్లో గుజరాత్ బౌలర్లు పేలవమైన బౌలింగ్‌తో నిరాశ పరిచారు. ఈ మూడు మ్యాచుల్లోనూ టైటాన్స్ బౌలర్లు ప్రత్యర్థి జట్లకు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ప్లేఆఫ్‌కు ముందు బౌలర్ల ప్రదర్శన జట్టును కలవర పరుస్తోంది. కిందటి మ్యాచ్‌లో చెన్నై ఏకంగా 230 పరుగుల భారీ స్కోరును సాధించింది. అంతకుముందు మ్యాచ్‌లో లక్నో 235 పరుగుల రికార్డు స్కోరును నమోదు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 199 పరుగులు సాధించి గుజరాత్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టింది. రషీద్ ఖాన్, సిరాజ్, అర్షద్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్, రబడా వంటి స్టార్ బౌలర్లు ఉన్నా గుజరాత్ ప్రత్యర్థి టీమ్‌లను కట్టడి చేయలేక పోతోంది. ఇది జట్టును ఆందోళనకు గురిచేస్తోంది.

# మ్యాచ్ మధ్యలో అయ్యర్‌తో అంబానీ డీలింగ్!

పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడంతో పాటు, ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశ్ అంబానీ, శ్రేయాస్ అయ్యర్ మధ్య జరిగిన సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ సంఘటన మ్యాచ్ మధ్యలో జరిగి, అంబానీ అయ్యర్‌తో ఏదో మాట్లాడుతున్నట్లు ఫోటోలు వైరల్ అయ్యాయి. పంజాబ్ విజయంతో ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. అయ్యర్‌ను ముంబై టీమ్‌లోకి తీసుకునే ప్రయత్నం అని నెటిజన్లు ఊహిస్తున్నారు. 11 సంవత్సరాల తర్వాత తొలిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడమే కాకుండా టాప్-టూలో లీగ్ మ్యాచ్‌లు ఫినిష్ చేసింది. సోమవారం ప్రియాంష్ ఆర్య, జోష్ ఇంగ్లిస్ అద్భుతంగా రాణించడంతో ముంబై ఇండియన్స్‌ను పంజాబ్ ఏడు వికెట్ల తేడాతో ఓడించి క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. కాగా, ఈ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఒక సంఘటన సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. జైపూర్‌లోని సవాయి మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ ప్రారంభ ఇన్నింగ్స్ మధ్యలో ముంబై యజమాని ఆకాష్ అంబానీ పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించాడు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సంఘటన మొదటి ఇన్నింగ్స్ 18వ ఓవర్లో జరిగింది. ఆకాష్ అంబానీ ఏదో చెబుతుంటే.. అది వినేందుకు అయ్యర్ అతని వైపు వంగి ఉన్నట్లు ఫొటోలో చూడొచ్చు. అయితే వారిద్దరూ ఏం మాట్లాడుకున్నారనే తెలియనప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల గురించి ఫన్నీ ఫన్నీ టెక్ట్స్ పెడుతున్నారు నెటిజన్లు. అయ్యర్‌ను కొనేందుకు, పంజాబ్ నుంచి ముంబై ఇండియన్స్ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆకాశ్ అంబానీ ప్రయత్నిస్తున్నట్లు అందులో చూడొచ్చు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ముంబైపై విజయంతో పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. 185 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు పవర్‌ప్లేలో అంత మంచి స్టార్ట్ లభించలేదు. కానీ ఇంగ్లిస్ (42




బంతుల్లో 73), ఆర్య (35 బంతుల్లో 62) కేవలం 59 బంతుల్లో 109 పరుగుల భాగస్వామ్యం అందించారు. ఆ కీలక పార్ట్నర్‌షిప్ పంజాబ్ తొమ్మిది బంతులు మిగిలి ఉండగానే టార్గెట్‌ను చేరుకునేందుకు దోహదపడింది.

# చిన్ననాటి కల నెరవేరింది!

భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడంతో, అతని చిన్ననాటి కల నెరవేరింది. గిల్ గతంలోనూ కొన్ని టీ20, వైట్ బాల్ టోర్నీల్లో నాయకత్వం వహించి అనుభవాన్ని సంపాదించాడు. దీజజ× చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, గిల్ వ్యూహాత్మకత, ప్రవర్తన ఆధారంగా ఎంపిక చేశామని వెల్లడించారు. ఈ టెస్ట్ సిరీస్ కోసం కరుణ్ నాయర్, సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ లాంటి కొత్త ముఖాలు కూడా ఎంపికయ్యారు. భారత క్రికెట్ జట్టు టెస్ట్ ఫార్మాట్‌కు ఓ కీలక మలుపు తిన్నట్లు కనిపిస్తోంది. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం, అతని స్థానాన్ని భర్తీ చేసే నాయకుడిగా యువ ఆటగాడు శుభ్‌మాన్ గిల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి నూతన టెస్ట్ కెప్టెన్‌గా ప్రకటించింది. ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడమే కాదు, అతనికి రిషబ్ పంత్‌ను డిప్యూటీగా నియమించారు. ఈ సందర్భంగా శుభ్‌మాన్ గిల్ తన తొలి స్పందనను తెలియజేస్తూ, చిన్నతనంలో తనకు ఉండే కల నెరవేరిందని హర్షాతిరేకంతో తెలిపాడు. "చిన్న పిల్లవాడిగా నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు, ఒక రోజు భారతదేశానికి టెస్ట్ కెప్టెన్ అవ్వాలని కలగన్నాను. ఆ కల నెరవేరడం నాకు గొప్ప గౌరవం. ఇది ఒక పెద్ద బాధ్యత," అని గిల్ దీజజ× విడుదల చేసిన వీడియోలో ఉద్వేగభరితంగా చెప్పాడు. గత రెండు సంవత్సరాల్లో గిల్ ఆటతీరు గణనీయంగా మెరుగుపడినప్పటికీ, ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలపై దీజజ× చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, "మేము గత సంవత్సరం నాటి నుంచే గిల్ ఆటను పరిశీలిస్తున్నాం. డ్రెస్సింగ్ రూమ్ నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో పాటు అతని ప్రవర్తన, వ్యూహాత్మకత ఇవన్నీ కలిపి అతన్ని నాయకత్వానికి సరైన ఎంపికగా నిలబెట్టాయి. అతను చిన్న వయస్సులోనే



అభివృద్ధి చెందాడు. కెప్టెన్‌గా ఒక లేదా రెండు టూర్ల కోసమే కాదు, దీర్ఘకాలికంగా మద్దతివ్వడానికి ఇది సరైన సమయం" అని తెలిపారు. గిల్ గతంలోనూ నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. 2024లో జింబాబ్వేలో టీ20 సిరీస్‌ను 4-1తో గెలిపించాడు. అంతేగాక, దుబాయ్‌లో 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన భారత జట్టులో వైట్-బాల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ అనుభవం అతనికి టెస్ట్ కెప్టెన్‌గా మారడంలో ఉపయోగపడుతుందని సెలక్షన్ కమిటీ భావిస్తోంది. గిల్ ఇప్పటివరకు 32 టెస్టులు ఆడి, 35.1 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఐదు సెంచరీలు, ఏడు అర్ధ సెంచరీలతో పాటు, అతను ఓపెనర్‌గా, నంబర్ 3 స్థానంలో తనను నిరూపించుకున్నాడు. ఇక గిల్ ఐపీఎల్‌లోనూ తన నాయకత్వ నైపుణ్యాన్ని రుజువు చేశాడు. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న గిల్ 2025 సీజన్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టును ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లే దిశగా పయనిస్తున్నాడు. అతని సహచరులు, కోచింగ్ సిబ్బంది గిల్ విశ్లేషణ సామర్థ్యాన్ని, ప్రశాంతతను, స్పష్టమైన వ్యూహాన్ని గమనించి ప్రశంసలు కురిపిస్తున్నారు.

# చెప్పి మరీ కొట్టిన పంజాబ్ కింగ్స్!

ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ అద్భుత ప్రదర్శనతో అగ్రస్థానాన్ని సాధించింది. శశాంక్ సింగ్, టోర్నమెంట్ ప్రారంభంలోనే పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్ లు పూర్తి చేసే సరికి టాప్‌లో ఉంటుందని ధీమాగా చెప్పాడు. అతని ధైర్యమైన ఊహాగానం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఐపీఎల్ 2025లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకొని.. క్వాలిఫైయర్ 1 ఆడేందుకు రెడీ అయిపోయింది. వారితో క్వాలిఫైయర్ 1లో పోటీ పడే టీమ్ గుజరాత్ టైటాన్సా? లేక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరా? అనేది.. మంగళవారం జరిగే ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌తో తేలిపోనుంది. ఆర్సీబీ గెలిస్తే.. క్వాలిఫైయర్ 1లో పంజాబ్‌తో తలపనుంది. ఒక వేళ లక్నో గెలిస్తే.. ఆర్సీబీ ఎలిమినేటర్‌లో ముంబైతో ఆడనుంది. కాగా.. పంజాబ్ కింగ్స్ దాదాపు 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్‌కు వెళ్లింది. అది కూడా టాప్ 2లో లీగ్ మ్యాచ్‌లు ఫినిష్ చేసి.. క్వాలిఫైయర్ 1 ఆడనుంది. పంజాబ్ కింగ్స్ ఇలాంటి ప్రదర్శన కనబరుస్తుందని టోర్నీ ఆరంభంలో ఎవరు ఊహించి ఉండరు. కానీ, ఓ ప్లేయర్ మాత్రం చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పాడు. పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి అయ్యేసరికి టేబుల్ టాపర్‌గా ఉంటుందని. అతను చెప్పినట్లు.. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకొని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి.. క్వాలిఫైయర్ 1లో తలపడేందుకు రెడీ అయిపోయింది. మరి పంజాబ్ కింగ్స్ కచ్చితంగా టాప్ 2లోనే ఉంటుందని చెప్పిన ఆ ప్లేయర్ మరెవరో కాదు.. ఆ జట్టు పొరపాటును వేలంలో కొనుగోలు చేసిన శశాంక్ సింగ్. గత ఐపీఎల్ సీజన్‌లో శశాంక్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. దీంతో అతన్ని ఐపీఎల్ 2025 కోసం కూడా పంజాబ్ కింగ్స్ రిటెన్ చేసుకుంది. ఈ ఏడాది కూడా అతని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. అలాగే ఆ జట్టుకు శ్రేయస్



అయ్యర్ కెప్టెన్‌గా రావడం కూడా పంజాబ్‌కు బాగా కలిసి వచ్చింది. అయితే.. మార్చ్ 17న ప్రముఖ యూట్యూబర్ శుభంకర్ మిశ్రాతో పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. శశాంక్ చాలా నమ్మకంగా పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తర్వాత నంబర్ వన్ స్థానంలో ఉంటుందని చెప్పాడు.


జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# కన్నప్ప హార్డ్ డ్రైవ్ మాయం



ఇప్పటికే పైరసీ, వీడియో లీకులతో సతమతమవుతున్న టాలీవుడ్ మరో కొత్త రకం దారుణాలు చవి చూడాల్సి వస్తోంది. జూన్ 27 విడుదల కాబోతున్న కన్నప్పకు సంబంధించి కీలక దృశ్యాలున్న హార్ట్ డిస్క్ ఒకటి మాయమయ్యిందనే వార్త అభిమానుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ ప్యాన్ ఇండియా మూవీకి విఎఫ్ఎక్స్ చేసిన ముంబై కంపెనీ దాన్ని మంచు విష్ణు ఆఫీస్ కు పంపిస్తే, ఆ డ్రైవ్ ని ఆఫీస్ బాయ్ నుంచి చరిత అనే ఉద్యోగి తీసుకెళ్లిందని, ఇప్పటిదాకా జాడ తెలియడం లేదని ఫిలిం నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదయ్యింది. దాంట్లో ఎంత డేటా ఉంది, ఎంత నిడివి లాంటి వివరాలు కంప్లైంట్ లో పొందుపరిచారట. సరిగ్గా ఇంకో నెల రోజుల్లో రిలీజ్ ఉండగా ఇలా జరగడం మంచు ఫ్యామిలీని ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే ఇది ఆషామాషీ సినిమా కాదు. వంద కోట్లకు పైగా పెట్టుబడి పెట్టిన ప్యాన్ ఇండియా మూవీ. ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి భారీ క్యాస్టింగ్ భాగమయ్యారు. విష్ణు ఎడతెరిపి లేకుండా బయట ప్రమోషన్లలో బిజీగా ఉన్నాడు. త్వరలోనే డబ్బింగ్ పనులు మొదలుపెట్టబోతున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ కు సంబంధించిన ప్లానింగ్ జరుగుతోంది. ఇలాంటి టైంలో హఠాత్తుగా హార్డ్ డ్రైవ్ లాంటివి అదృశ్యం కావడం చాలా తీవ్ర పరిణామమనే చెప్పాలి. నిర్మాతలు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొందరి నమ్మక ద్రోహం వల్ల ఈ తరహా ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. గేమ్ చేంజర్ ఎడిటింగ్ రూమ్ నుంచే పైరసీ కాపీ బయటికి వెళ్లిపోవడం గురించి ఇప్పటిదాకా దోషులెవరో సరయిన రీతిలో బయటపడలేదు. ఆ నేరం శాటిలైట్ లో జరిగిందా లేక లోపలున్న వాళ్ళు చేశారా అనేది ఇంకా విచారణ చేస్తూనే ఉన్నారు.

## రీ రిలీజ్ సినిమాకు ప్రీమియర్ షోలు



ఖలేజాకు జరుగుతున్న అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తుంటే ఆశ్చర్యమో ఆనందమో అర్థం కాని ఒక విచిత్రమైన పరిస్థితిలో అభిమానులున్నారు. వారం ముందుగానే బుక్ మై షోలో టికెట్లు పెడితే హాట్ కేకుల్లా అమ్ముడుపోవడం చూసి ట్రేడ్ నివ్వెరపోతోంది. మొదటిరోజు నాటికి మూడు కోట్లకు పైగా గ్రాస్ వసూలయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మాములుగా ఈ మొత్తం ఒక్కోసారి టయర్ 2 హీరోల కొత్త రిలీజులకు కూడా రాదు. అలాంటిది ఒక పాత మూవీకి ఈ స్థాయి రెస్పాన్స్ చూసి మహేష్ బాబుని సామి శిఖరం అనడం తప్ప అభిమానులు ఇంకేం చేయగలరు. ఇక్కడితో ఈ సునామి ఆగడం లేదు.పబ్లిక్ డిమాండ్ చూసి ఒక రోజు ముందు అంటే మే 29న హైదరాబాద్ లో స్పెషల్ ప్రీమియర్లు వేసేందుకు రెడీ అవుతున్నారు. ఆర్టిసి క్రాస్ రోడ్స్ లో టికెట్ రేట్ బ్లాకులో కనీసం అయిదు వందల నుంచి రెండు వేల రూపాయల మధ్యలో ఉండొచ్చని ఫ్యాన్స్ మాట్లాడుకుంటున్నారు. నిజానికి ఒరిజినల్ రిలీజ్ టైంలో ఫ్లాప్ గా నిలిచి నిర్మాతకు నష్టాలు తెచ్చిన ఖలేజా క్రమంగా కల్ట్ స్టేటస్ దక్కించుకోవడం తెలిసిందే. ముఖ్యంగా ఓటిటి, శాటిలైట్ ఛానల్స్ లో వచ్చాక దీనికి కల్ట్ ఫాలోయింగ్ పెరిగింది. అప్పట్లో థియేటర్లో మిస్ చేసిన బ్యాచులన్నీ ఇప్పుడు చూసేందుకు ఎగబడుతున్నాయి. ఖలేజా తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే భైరవం కోసం రిజర్వ్ చేసిన కొన్ని షోలు స్క్రీన్లు ఇవ్వాల్సి వస్తోందని అఫ్ ది రికార్డు బయ్యర్ల నుంచి వినిపిస్తున్న మాట. డిమాండ్ అండ్ సప్లై సూత్రం అనుసరించి ఇలా చేయడం తప్పడం లేదని అంటున్నారు. ేఖర్ రెడ్డి, సికిందర్ బాబా, రవికుమార్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తుడరమ్.. ఓటీటీ డేట్ వచ్చేసింది



మలయాళ ఇండస్ట్రీ బాక్సాఫీస్ లెక్కల్ని ఎప్పటికప్పుడు సవరిస్తూ ఉండే హీరో.. మోహన్ లాల్. నెల రోజుల వ్యవధిలో ఆయన సినిమాలు రెండు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ముందుగా మార్చి నెలాఖర్లో భారీ అంచనాల మధ్య వచ్చిన ఎల్–2 ఎంపురాన్ డివైడ్ టాక్ తెచ్చుకుని కూడా ఇండస్ట్రీ హిట్ అయింది. ఆ తర్వాత నెల రోజుకే తుడరుమ్ పెద్దగా అంచనాల్లేకుండా విడుదలై అదిరిపోయే టాక్‌తో బ్లాక్ బస్టర్ అయింది. కేరళలో వంద కోట్ల వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా ఇది రికార్డు నెలకొల్పడం విశేషం. మొత్తంగా ఇప్పటిదాకా రూ.230 కోట్ల వసూళ్లతో టాప్–3 మలయాళ గ్రాసర్‌గా నిలిచింది. ఇంకా ఆ సినిమా థియేట్రికల్ రన్ కొనసాగుతోంది. 'తుడరుమ్'ను ముందు ఈ నెల మూడో వారంలోనే ఓటీటీలో రిలీజ్ చేయాల్సింది. కానీ థియేటర్లలో ఈ సినిమా అదరగొడుతుండడంతో ఒక వారం డిజిటల్ రిలీజ్‌ను వాయిదా వేశారు. తాజాగా ఓటీటీ డేట్‌ను టీం అనౌన్స్ చేసింది. ఈ నెల 30 నుంచి జియో హాట్ స్టార్ ద్వారా ఈ చిత్రం స్ట్రీమ్ కానుంది. ఈ మధ్య మలయాళ చిత్రాలను ఆ భాష వాళ్లే కాక దేశవ్యాప్తంగా బాగా చూస్తున్నారు. తెలుగు వాళ్లయితే మలయాళ చిత్రాలకు పట్టం కడుతున్నారు. ఎప్పటికప్పుడు అక్కడి హిట్ చిత్రాల వివరాలు తెలుసుకుని ఓటీటీ డేట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో అలా ఎక్కువ వెయిట్ చేస్తున్న సినిమా.. తుడరుమ్ అనే చెప్పాలి. ఈ సినిమాకు అదిరిపోయే రివ్యూలు వచ్చాయి. మౌత్ టాక్ కూడా అదిరిపోయింది. నిజానికి తుడరుమ్‌ను తెలుగులో కూడా రిలీజ్ చేసినప్పటికీ థియేటర్లకు వెళ్లి జనం పెద్దగా చూడలేదు. వారం రోజుల రన్ తర్వాత సినిమాను థియేటర్ల నుంచి తీసేశారు. ఓటీటీలో సినిమా చూసేందుకు మాత్రం చాలామంది ఎదురు చూస్తున్నారు.

## మెగా ఫ్యాన్స్ కూల్ అయినట్లేనా?



బాలీవుడ్లో కొన్నేళ్లుగా నడుస్తున్న 'బాయ్‌కాట్' ట్రెండ్‌ను ఈ మధ్య తెలుగు వాళ్లు కూడా అందిపుచ్చుకుంటున్నారు. సినిమాలో ఏదైనా అభ్యంతరకర డైలాగ్ ఉన్నా.. లేదంటే చిత్ర బృందంలోని వారు హద్దులు దాటి మాట్లాడినా, సోషల్ మీడియా పోస్ట్ పెట్టినా.. ఆ సినిమాను బాయ్‌కాట్ చేయాలని పిలుపునిస్తున్నారు. కొన్ని నెలల కిందట వైసీపీని ఉద్దేశించి కమెడియన్ పృథ్వీ ఏదో అన్నాడని.. 'లైలా' సినిమాను ఆ పార్టీ వాళ్లు టార్గెట్ చేశారు. ఆ సినిమా కంటెంట్ లేక డిజాస్టర్ అయినా.. తామే దాన్ని ఫెయిల్ చేసినట్లు చెప్పుకున్నారు. ఇక తాజాగా 'భైరవం' సినిమా రెండు వర్గాలకు టార్గెట్ అయింది.ముందేమో దర్శకుడు విజయ్ కనకమేడల చేసిన ఒక పొలిటికల్ కామెంట్‌పై వైసీపీ వాళ్లు ఫైర్ అయ్యారు. ఇంతలో ఆశ్చర్యకరంగా మెగా ఫ్యాన్స్ లైన్లోకి వచ్చారు. దర్శకుడి పాత ఫేస్ బుక్ పోస్టు మీద వాళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'బాయ్‌కాట్ భైరవం' హ్యాష్‌ట్యాగ్‌ను ట్రెండ్ చేశారు. వీళ్లు అందుకోగానే.. వైసీపీ వాళ్లు సైలెంట్ అయ్యారు. ఐతే నిన్నటి ప్రి రిలీజ్ ఈవెంట్లో మెగా అభిమానులను కూల్ చేసే ప్రయత్నం గట్టిగానే జరిగింది. విజయ్.. చిరు డైలాగ్ చెప్పి తన మెగా అభిమానాన్ని చాటుకున్నాడు. ఆల్రెడీ మెగా ఫ్యాన్స్‌కు సారీ చెప్పిన అతను.. నిన్నటి ఈవెంట్లో ఆ వివాదం గురించి ఏమీ మాట్లాడలేదు. తర్వాత మంచు మనోజ్.. విజయ్ గురించి చాలా బాగా మాట్లాడ్డమే కాక.. తన ప్రమేయం ఏమీ లేని వివాదానికి తాను సారీ చెప్పాడు. ఆల్రెడీ కుటుంబ వివాదానికి సంబంధించి మనోజ్ మీద జనాల్లో సానుభూతి ఉంది. ఇక ఈ సినిమాను కాపాడ్డం కోసం తన తాపత్రయమంతా నిన్న కనిపించింది. ఈ నేపథ్యంలో మెగా ఫ్యాన్స్ కూల్ అయినట్లే కనిపిస్తున్నారు.

## మార్కో హీరో మీద పోలీస్ కంప్లయింట్

సమాజంలో లాగే సినీ పరిశ్రమలోనూ ఈర్ష్యా ద్వేషాలు ఉంటాయి. కాకపోతే అవి అన్ని సందర్భాల్లో బయటపడవు. ఇమేజ్ లు దెబ్బ తింటాయనే ఉద్దేశంతో జాగ్రత్త పడతారు. మార్కో హీరో ఉన్ని ముకుందన్ ఉదంతం ఉదాహరణగా నిలుస్తోంది. కేరళ మీడియా కథనాల ప్రకారం ముందు జరిగిందేంటో చూద్దాం. ఇటీవలే టోవినో థామస్ నటించిన నరివెట్ట ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలయ్యింది. రివ్యూలు పాజిటివ్ గానే వచ్చాయి. పోలీస్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ కాప్ డ్రామాలో కథనం కొంచెం నెమ్మదిగా ఉన్నప్పటికీ ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుని హిట్ దిశగా వెళ్తోంది. ఉన్ని ముకుందన్ దగ్గర గతంలో మేనేజర్ గా పని చేసిన విపిన్ ఈ నరివెట్టను ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో కోపం వచ్చిన మార్కో హీరో కక్కనాడ్ ప్రాంతంలో ఉన్న ఒక అపార్ట్ మెంట్ లో విపిన్ ని దూషించడమే కాక ఏకంగా చేయి కూడా చేసుకున్నాడు. ఈ ఘటన సోమవారం బాగా పొద్దుపోయాక జరిగిందని సదరు మేజర్ కంప్లయింట్ లో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇన్ఫో పార్క్ పోలీస్ స్టేషన్ లో నమోదైన ఫిర్యాదు మీద విచారణ జరుగుతోంది. సిసి కెమెరాలు, ఇతర సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలకు ఉపక్రమించబోతున్నారు. ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. అయినా తనకు సంబంధం లేని సినిమా బాగుందని ఎక్స్ మేనేజర్ పొగిడితే దానికి ఉన్ని ముకుందన్ ఇలా రియాక్ట్ కావడం విచిత్రమే. మార్కోతో ఒక్కసారిగా మార్కెట్ పెరిగిన ఈ హీరోకు మాస్ లో ఫాలోయింగ్ వచ్చేసింది,. తెలుగులో భాగమతి, జనతా గ్యారేజ్ లో సపోర్టింగ్ రోల్స్ చేసిన ఉన్ని ప్రస్తుతం మార్కో 2 చేసే ప్లాన్ లో ఉన్నాడు.



## 'స్పిరిట్'లో స్పైసీ కంటెంట్ ?



దీపికా పదుకునేని వద్దనుకున్నాక స్పిరిట్ హీరోయిన్ గా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా త్రిప్తి డిమ్రిని ఎంచుకోవడం బయటి వాళ్ళకేమో కానీ ఫ్యాన్స్ కి మాత్రం షాకింగ్ గా ఉంది. ఎందుకంటే ఎలా చూసుకున్నా ఆమె ప్రభాస్ రేంజ్ కాదు. ఆ మాటకొస్తే యానిమల్ లో చేసింది, గుర్తింపు వచ్చింది కూడా బోల్డ్ కంటెంట్ వల్ల కానీ పెర్ఫార్మన్స్ ద్వారా కాదనేది అధిక శాతం వ్యక్తం చేసే అభిప్రాయం. మరి స్పిరిట్ లాంటి పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ బ్యాక్ డ్రాప్ లో ఆమె ఎలా ఫిట్టవుతుందనే ప్రశ్నకు సమాధానం సినిమా చూస్తే కాని దొరకదు. అయితే ముంబై రిపోర్ట్స్ లో వినిపిస్తున్న సమాచారం కొంత ఆసక్తి రేపేలా ఉంది.వాటి ప్రకారం స్పిరిట్ కూడా సెన్సార్ నుంచి ఏ సర్టిఫికెట్ తెచ్చుకునే మూవీనే. వయొలెన్స్, రొమాన్స్ లో తనదైన మార్కు చూపించే సందీప్ రెడ్డి వంగా వాటిని ప్రభాస్ సినిమాలో ఇంకా ఎక్కువ డోస్ లో చూపించబోతున్నాడట. ఆ సీన్లు, ఎపిసోడ్లు ముందే హీరోకు వివరించి అవి ఏ సందర్భంలో వస్తాయి, తాను ఎలా ప్రెజెంట్ చేయబోతున్నాడు తదితరాలన్నీ స్టోరీ బోర్డు రూపంలో వివరించాడని టాక్. చాలా కన్విన్సింగ్ గా అనిపించిన ప్రభాస్ ఎస్ చెప్పినట్టు తెలిసింది. అంటే ఇప్పటిదాకా డార్లింగ్ ని ఏ సినిమాలో చూడనంత బోల్డ్ అండ్ రొమాంటిక్ గా స్పిరిట్ లో చూడొచ్చని అనఫీషియల్ టాక్. దీని సంగతి పక్కనపెడితే స్పిరిట్ లో ఎలివేషన్లు, పోరాటలు నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయని అంటున్నారు. పలువురు విదేశీ నటీనటులతో పాటు ఎవరూ ఊహించని ఒక స్టార్ క్యామియో అంచనాలను ఎక్కడికో తీసుకెళ్తుందని అంటున్నారు. ఆ పేరు బయటికి రాలేదు కానీ సమయం వచ్చినప్పుడు లీకైతే మాత్రం సోషల్ మీడియా బద్దలు కావడం ఖాయమంటున్నారు.